క్లుప్తంగా

భుజంగరావుకు మొదటి ప్రాధాన్యత ఓటేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి బషీర్

కొడంగల్ రూరల్: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి బి.భుజంగరావును గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఇందనూర్ బషీర్ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు శాసన మండలిలో వినిపించేందుకు మొదటి ప్రాధాన్యత ఓటు భుజంగరావుకు వేసి గెలిపించాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మహమూద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.రాజు, సీహెచ్.శ్రీనివాసులు, శ్యాంసుందర్, లక్ష్మణ్, సురేశ్‌గౌడ్, ఎండీ.ముస్తాఫా, కె.వెంకట్, అబ్దుల్‌రహీం తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి ఉగాది బ్రహ్మోత్సవాలు



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ పాలకవర్గం

కుల్కచర్ల: పాంబండ రామలింగేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పాంబండ ఆలయ చైర్మన్ రాములు, ఈఓ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల పరిధిలోని పాంబండ రామలింగేశ్వర దేవస్థానంలో ఉగాది బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 12నుంచి పాంబండ బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఆలయ డైరక్టర్లు లక్ష్మయ్య, సంజీవ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రగతి చూపుదాం



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట: ఈ విద్యాసంవత్సరంలో ప్రతి పాఠశాలలో విద్యాప్రగతి చూపుతామని ఉపాధ్యాయులన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొంరాస్‌పేట, చౌదర్‌పల్లి క్లస్టర్ పాఠశాలల పరిధిలోని ఉపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యా సంవత్సరంలో వార్షికపరీక్షలు సమీస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని క్లస్టర్ హెచ్‌ఎం శ్రీహరిరెడ్డి సూచించారు. ఒకటో తరగతి తెలుగు పాఠం డెమో క్లాస్ చెప్పారు. సీఆర్‌పీలు నర్సింలు, బావుసింగ్, రాందాస్, ఆర్‌పీలు అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంద శాతం మొక్కలు నాటాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

అనంతగిరి: వికారాబాద్ మండలం ద్యాచారం గ్రామాన్ని శుక్రవారం ఎంపీడీఓ సత్తయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో హరితహారం నర్సరీ, క్రీడా మైదానం, డంపింగ్‌యార్డులను పరిశీలించారు. నర్సరీలో మొక్కలు ఏపుగా పెంచడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో నర్సరీల్లో మొక్కలు లక్ష్యానికి అనుగుణంగా పెంచి 100 శాతం వచ్చేలా చూడాలన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌లో చెట్లకు పాదులు తీయించాలని, వాటి నిండా విధిగా నీరు పట్టాలన్నారు.

ఎల్లమ్మ జాతర ప్రారంభం

మూడు రోజులపాటు ఉత్సవాలు



ఉత్సవాలకు హాజరైన భక్తులు

పరిగి: మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ జాతర శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. విశ్వకర్మ సంఘం, విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ వడ్ల పాండురంగం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతర మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మూడు రోజు పాటు ఉత్సవాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి



పరిగి: సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



బొంరాస్‌పేట: నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

- సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి: అణగారిన వర్గాల ఆశాజ్యోతి, తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మహిళాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుందఅశోక్‌కుమార్, ఎంపీపీ అరవింద్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, ఆంజనేయులు, మౌలానా, రావి, వెంకటయ్య, రవీందర్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పించిన ఉపాధ్యాయులు

బంట్వారం: సావిత్రిబాయి పూలే వర్ధంతిని శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్ ,సెక్రటరీ రాంచంద్రయ్య సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ ,శ్రీనివాస్ ,ఉమా, నాగజ్యోతి ,గంగాధర్‌రావు ,అంజయ్య ,గీతాంజలి ,కృష్ణవేణి ,శ్రీదేవి ,దివ్యకుమారి ,సంకీర్తన ,సాయికీర్తన పాల్గొన్నారు.

సీఐటీయూ కార్యాలయంలో..

అనంతగిరి: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలు ముందుకు తీసుకుపోవాలని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి రవి అన్నారు. శుక్రవారం ఆమె వర్ధంతిని పురస్కరించుకుని సీఐటీయూ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైపాల్, సుదర్శన్, వెంకటేశ్, దిలీప్, సురేశ్‌రాజు పాల్గొన్నారు.

విద్యార్థుల నివాళి

కొడంగల్ రూరల్: సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యూ.రమేష్‌బాబు మాట్లాడుతూ మొదటి మహిళా అధ్యాపకురాలు, ఆధునిక భారత చరిత్రలో ధృవతార సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, డీవీఎంసీ మెంబర్ కె.దస్తప్ప, జి.అశోక్, బాలు, సాయిలు, చిన్నయ్య పాల్గొన్నారు.

విద్యావనరుల కేంద్రం ఎదుట..

బొంరాస్‌పేట: మండల పరిధిలోని ఉపాధ్యాయులు శుక్రవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం ఎదుట సావిత్రిబాయి విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పూలమాల వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీవీపీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, క్లస్టర్ హెచ్‌ఎం శ్రీహరిరెడ్డి, ఉపాధ్యాయులు గౌరారం గోపాల్, శ్రీప్రియ, అనిల్‌కుమార్, వెంకటేశ్ తదితరులున్నారు.



బంట్వారం: జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులు



కొడంగల్ రూరల్: అప్పాయిపల్లి పాఠశాలలో..



అనంతగిరి: నివాళి అర్పిస్తున్న నాయకులు

సేవాభావాన్ని అలవర్చుకోవాలి



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న నేతలు

కుల్కచర్ల: ప్రతీ ఒక్కరు సేవాభావాన్ని అలవరుచుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో మాజీ సర్పంచ్ మఠం వీరమ్మ జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ.. కుటుంబీకుల జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపయుక్తమైన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మఠం ప్రమీల, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింలు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, బీఆర్‌ఎస్ యూత్‌వింగ్ మండల అధ్యక్షుడు మేగ్యానాయక్, మండల కోఆప్షన్ సభ్యులు జుబేర్, మఠం రాజశేఖర్, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలింపుపై చర్యలు తీసుకోవాలి

మొయినాబాద్: ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని చిన్నమంగళారం గ్రామస్తులు తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమిలో సర్పంచ్ కుమారుడు అక్రమంగా సుమారు 300 ట్రిప్పుల మట్టిని తరలించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచ్ పదవిని అడ్డు పెట్టకొని అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామస్తులు వెంకటేష్, ఆంజనేయులు గౌడ్, నర్సింగ్‌రావు, గోపాల్‌రెడ్డి, రాములు, మల్లేష్, శంకర్, అంజి ఉన్నారు.

టెక్నికల్ స్కిల్స్‌పై అవగాహన అవసరం



పరిగి: వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

కుల్కచర్ల: టెక్నికల్ స్కిల్స్‌పై ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరమని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు కంప్యూ టర్‌పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు రాజు, సర్పంచ్ సౌమ్యారెడ్డి, నాయకులు వెంకటయ్య, శ్రీశైలం, కృష్ణ య్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని అప్పాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్‌ఎం విష్ణు, ఉపాధ్యాయులు నాగప్ప, చంద్రకళాబాయి, వెంకటయ్య, వీరేశం అభినందించారు.

మహిళాభ్యున్నతితోనే దేశాభివృద్ధి



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మహిళా ప్రధానోపాధ్యాయులు

- ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టీనావతి
- ఘనంగా మహిళా దినోత్సవం

చేవెళ్ల: మహిళలు తలచుకుంటే ఏదైనా సాధ్యమేనని చేవెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టీనావతి అన్నారు. శుక్రవారం పాఠశాలలో వెల్‌స్పన్ ఫౌండేషన్, పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పలు పాఠశాలల మహిళా ఉపాధ్యాయులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో అనేక మార్పులు జరుగుతున్నాయని, మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మహిళలు వారివారి ప్రతిభ ఆధారంగా వివిధ రంగాల్లో రాణిస్తున్నట్లు చెప్పారు. మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలపై పెరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు ఆగాలని, ఇందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. మహిళల్లో మరింత చైతన్యం రావాల్సి ఉందన్నారు. ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. మహిళా శక్తి ముందు ఏ శక్తి తట్టుకోలేదన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెల్‌స్పన్ ప్రాజెక్టు మేనేజర్ బీ భద్రయ్య, బీసీఐ మనేజర్ రవీంద్రనాథ్ రావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆర్ లక్ష్మి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హెచ్‌ఎం రజియా సుల్తానా, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, వెల్‌స్పన్ సీఎస్‌ఆర్ హెడ్ కే సురేఖ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

- ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్

షాద్‌నగర్: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని, అప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని హైదరాబాద్ ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్‌లోని రైతు కాలనీలో గల ఉర్దూ మీడియం పాఠశాలలో కౌన్సిలర్ ఎండీ గౌస్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంబంధించిన మోడల్ పేపర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. ఉర్దూ భాషాభివృద్ధికి రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ఆశించిన మేర కృషి చేయడం లేదన్నారు. ఎంఐఎం ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వార్షి పరీక్షల సమయం దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరీక్షలంటే భయాన్ని వీడాలన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. కార్యక్రమంలో నేతలు, ప్రజాప్రతినిధులు జాఫర్‌ఖాన్, నవాస్ ఉద్దీన్, అహ్మద్, ఆసీఫ్ హుస్సేన్, సలీం, అబ్దుల్ రావూఫ్, వహీద్ హుస్సేన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్ఞానం కోసమే భీమ్ దీక్ష

ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి: ప్రతీ ఒక్కరికి జ్ఞానం అందించాలనే ఉద్దేశంతోనే స్వేరోస్ భీమ్ దీక్ష నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14 వరకు స్వేరో నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించే భీమ్ దీక్ష వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే తన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహనీయుల జయంతిని పురస్కరించుకుని ఈ దీక్ష నిర్వహించడంతో ఎంతో మందిలో మార్పు వస్తుందన్నారు. పదేళ్లుగా భీమ్ దీక్ష నిర్వహిస్తూ సమాజ హితం కోసం పాటు పడుతున్నారన్నారు. నెల రోజుల పాటు నిర్వహించే భీమ్ దీక్షలో ప్రతీ ఒక్కరు పాల్గొని జ్ఞానాన్ని పొందాలని సూచించారు. పట్టణ కేంద్రంలోని ఎస్‌వీ గార్డెన్‌లో నిర్వహించే భీమ్ దీక్షలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరిశ్చందర్, స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్నాపూర్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్‌పల్లి శ్రీనివాస్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

కొడంగల్ రూరల్: పట్టణంలోని 8వ వార్డులో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను శుక్రవారం కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, అంజద్‌ఖాన్, మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు పరిశీలించారు. ఫిబ్రవరిలో ఎమ్మెల్యే పర్యటనలో కాలనీవాసులు సమస్యలను ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు పనులు కొనసాగుతున్నాయి.

గ్రామాభివృద్ధి పనులను చేపట్టండి

సర్పంచ్ రాజిరెడ్డి

దోమ: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని దోమ సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి పనుల్లో గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దస్తయ్య తదితరులున్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్

పరిగి: పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల ఆసక్తిని గమనిస్తూ ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తల్‌హా హబీబ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను గుర్తించండి

- ఎంపీడీఓ శైలజారెడ్డి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శైలజారెడ్డి

మోమిన్‌పేట: గ్రామాల్లోని గ్రామ కంఠం పరిధిలో ఉపాధి కూలీలతో చేయించాల్సిన పనులను గుర్తించాలని ఎంపీడీఓ శైలజారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్యార్‌ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షపు నీరు పొలాల మీదుగా వచ్చేలా ఉంటే మళ్లింపు కాల్వల పనులు చేయించవచ్చునన్నారు. కచ్చ సైడ్ డ్రైన్ వంటి పనులను చేయవచ్చని సూచించారు. ముళ్ల పొదలను తొలగించి లెవలింగ్ పనులు, ప్లాంటేషన్ పనులు చేయించవచ్చన్నారు. 100శాతం పన్నులు వసూలు చేయాలని చెప్పారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శంకర్, కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్తయ్య

- ఎంపీడీఓ సత్తయ్య

అనంతగిరి: విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయిలో ఎదగాలని ఎంపీడీఓ సత్తయ్య అన్నారు. శుక్రవారం వికారాబాద్‌లోని గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. కష్టపడితేనే విజయం సాధ్యమవుతుందన్నారు. నిరంతర శ్రమ తప్పకుండా విజయాన్ని అందిస్తుందన్నారు. పరీక్షలకు ప్రణాళికబద్ధంగా సన్నద్ధమవ్వాలని సూచించారు. టీవీ, సెల్ ఫోన్‌లకు సాధ్యమైనంత దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాజవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ



కరపత్రాలు పంచుతున్న సుభాష్‌యాదవ్

ధారూరు: చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయని, ఏ మాత్రం అభివృద్ధి జరగడం లేదని టీడీపీ నియోజకవర్గం అధ్యక్షుడు సుభాష్‌యాదవ్ అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి మండల పరిధిలోని గురుదోట్ల, అంపల్లి, దోర్నాల్ గ్రామాల్లో పర్యటించారు. ప్రజలతో కలిసి మాట్లాడి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చిన తెలుగుదేశం పార్టీని ఆదరించాలనీ కోరారు. గతంలో టీడీపీ హయాంలో సీఎంలుగా పనిచేసిన ఎన్టీరామారావు, చంద్రబాబునాయుడు పేదలకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దివాకర్, మండల కో ఆర్డినేటర్ వెంకటేశం, నాయకులు ఉదయ్‌కుమార్, రాంచందర్, నర్సింహులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్ల ఆవశ్యకతను వివరించండి



ఆరోగ్య సిబ్బందికి బహుమతులు అందజేస్తున్న డాక్టర్ స్రవంతి

షాద్‌నగర్: రెండేళ్లలోపు చిన్నారులందరికీ విధిగా వ్యాక్సిన్లు వేయించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డాక్టర్ స్రవంతి ఆరోగ్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ.. గ్రామాల్లోని గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే వారికి టీటీ ఇంజక్షన్లు, ఐరన్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతి సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గర్భిణులకు వివరించాలన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి వెంటనే అద్దాలను పంపిణీ చేయాలన్నారు. గత ఫిబ్రవరి నెలలో బీమారం సబ్‌సెంటర్‌కు చెందిన ఆశ వర్కర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి చేయించి నందుకు వారికి బహుమతులను అందజేశారు. సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్ వైజర్లు చంద్రకళ, శ్రీరామ, ఫార్మాసిస్టు ఉదయ్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.